# అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలి


**లేకపోతే మక్తల్ నుంచే పెద్ద ఎత్తున నిరసన ప్రారంభిస్తాం : మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

మక్తల్, డిసెంబరు 24 ప్రభాతవార్త: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను తక్షణమే కేంద్ర మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేవుళ్లతో సమానంగా అంబేద్కర్‌ను ప్రజలు పూజిస్తారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కారణంగానే బీసీ, ఎస్సీ,ఎస్టీలు, అగ్రవర్ణాల పేదలు సంక్షేమ ఫలాలు పొందుతున్నారని అన్నారు. కానీ ఇటీవల అమిత్ షా అంబేద్కర్ పట్ల అవహేళన చేస్తూ మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని, అమిత్‌షాను బర్తరఫ్ చేసే వరకు వెనక్కి తగ్గేది లేదని అన్నారు. సినీ స్టార్ అల్లు అర్జున్ థియేటర్ ఘటన విషయంలో సైతం సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల పక్షాల నిలిచారని, సామాన్యుడి కుటుంబం కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ మద్దతు పలికి అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఇటీవల జరిగిన మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు కనివిని ఎరుగని రీతిలో విజయవంతమయ్యాయని, ప్రతి ఒక్కరూ కురుమూర్తి, మన్యంకొండ జాతర తరహాలో అద్భుతంగా జరిగాయని ప్రజలు చర్చించుకున్నట్లు తన దృష్టికి వచ్చిందని అన్నారు. సమావేశంలో నాయకులు గొల్లపల్లి నారాయణ, చంద్రకాంత్ గౌడ్, ఎ.రవికుమార్,కోళ్ల వెంకటేష్, కున్ని నాగేందర్, కావలి ఆంజనేయులు, రాయికోడ్ ఆనంద్, వల్లంపల్లి లక్ష్మణ్, శంషుద్దీన్, కావలి తాయప్ప, నూరుద్దీన్, పంచలింగాల నగేష్, బోయ నరసింహ, సాదిక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి భాస్కర్, బ్యాగర్ సురేష్, శేఖర్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మా ప్రభుత్వం మా ఇష్టం

# పీకి పారేస్తాం..

**మీ ఇష్టం ఉన్న చోట చెప్పుకోండి**

**ఖిల్లాఘణపురం డిసెంబరు 24 ప్రభాతవార్త:** మా ప్రభుత్వం మా ఇష్టం పీకి పారేస్తామని మల్కిమియన్ పల్లి గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎంపీడీఓ వెంకటాచారి ముందే హల్ చల్ చేశారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మండల పరిధిలోని మల్కిమియన్ పల్లి గ్రామంలో మంగళవారం అధికార పార్టీ కి చెందిన గ్రామస్తులు సలికలాపూర్ గ్రామానికి చెందిన ఓ ముఖ్య నాయకుని ఆధ్వర్యంలో దేవాలయం దగ్గర సమావేశం ఏర్పాటు చేసి దాదాపు 3 లక్షలకు పైగా రూపాయలు ఖర్చుపెట్టి ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాన్ని తొలగించి అక్కడ గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని అధికార పార్టీకి చెందిన కొందరు ఆలోచన చేసి పల్లె ప్రకృతి వనాన్ని దాదాపు ఐదు కడీలు జెసిబి సహాయంతో 340 చెట్లు పీకి వేశారు. అక్కడే ఉన్న ఎంపీడీఓ వెంకటాచారి చెప్పిన వినకుండా ఈ పనులు చేస్తుండడంతో ఎంపీడీఓ అక్కడి నుండి వెళ్లిపోయారు. గ్రామస్తులు చెప్పిన అధికార పార్టీ నాయకులు వినకపోవడంతో మండలానికి చెందిన కొందరు విలేకరులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో కలెక్టర్ ఎంపీడీఓ కు ఫోన్ చేయడంతో మళ్లీ వెళ్లి ఎంపీడీఓ జెసిబి ని ఎక్కడ నుంచి పంపించారు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన పలువురి ఆధీనంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాకు ఉన్నాయని వాటిని వదిలిపెట్టి కావాలని పల్లెపార్కులు తొలగించాలని దురాలోచనతో ఇలాంటి పనులు చేపడుతున్నారని జిల్లా అధికారులు వెంబడి స్పందించి గ్రామంలో ఉన్న గ్రామ కంఠంతోపాటు సర్వే నంబర్ నాలుగు లో 10 గంటలకు పైన స్థలం కబ్జాలో ఉన్నదని వాటిని సర్వే చేసి, గ్రామపంచాయతీ భవనంతో పాటు, మహిళా సమైక్య భవనం, యువజన సంఘం భవనం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



పల్లె పకృతి వనాన్ని జెసిబితో తొలగించిన దృశ్యం

పిఎం కిసాన్ యోజనను

# రైతులకు లబ్ధి చేకూర్చాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రధాన మంత్రి కిసాన్ యోజనను జిల్లా రైతులకు లబ్ధి చేకూర్చాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. 2019 ఫిబ్రవరి 1 కంటే ముందే భూమి ఉన్నప్పటికీ పాస్‌బుక్ రాలేకపోవటం వల్ల జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ డబ్బులు అందడం లేదని, అలాంటి రైతులు ఇప్పుడు మీ సేవ లేదా సాధారణ సేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు పీఎం కిసాన్ యోజన పథకానికి సంబంధించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన రైతులకు పిఎం కిసాన్ యోజన పథకాన్ని వర్తింపచేయాలన్నారు. మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, సీఎస్‌సీ కేంద్రాల నిర్వాహకులు పిఎం కిసాన్ యోజన పోర్టల్ ను ఒకటికి రెండుసార్లు పరిశీలించి రైతుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ రైతు పటాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డుతో పాటు లింక్ డాక్యుమెంట్ (మాకు భూమి 2019 కంటే ముందే ఉందని నిర్ధారించే పహాణి, ఆర్‌వోఆర్) తో జతపర్చి పిఎం కిసాన్ యోజన కోసం దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏ.ఈ.ఓ తో నివృత్తి చేసుకోవాల ని తెలిపారు. ఇప్పటికే పిఎం కిసాన్ యోజన పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని రైతులకు ఆ పథకాన్ని వర్తింప చేయడానికి ఏవోలు, ఏఈవోలు మీ సేవా, సీఎస్‌సీ కేంద్రాల నిర్వాహకులు కృషి చేయాలని ఆయన కోరారు. ఒక వేళ రైతు చనిపోతే వారసత్వంగా వారి పిల్లలకూ పథకం వర్తిస్తుందని, అలాంటివారు తమ తండ్రికి పిఎం కిసాన్ యోజన లబ్ధి పొందినట్లు ప్రూఫ్ పెడితే సరిపోతుందని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

# భూత్పూర్ ఎమ్మార్సీ కార్యాలయానికి తాళం

**- పక్షం రోజులుగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె - ఆటకెక్కిన కేజీబీవీ విద్యార్థినుల చదువులు**

**భూత్పూర్,డిసెంబరు 24,ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ జిల్లాలోని దాదాపు 600మంది సమగ్ర శిక్షా అభియాన్(ఎస్ఎస్ఎ) ఉద్యోగులు, సిబ్బంధి గడిచిన పక్షం రోజులగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. స్వీపర్లు,ఆఫీస్ బాయ్స్ మొదలు కేజీబీవీ ఉపాధ్యాయులు,అధికారుల వరకు సమ్మెలో పాల్గొనడంతో కేజీబీవీలో చదువులు ఆటకెక్కాయనే విమర్శలు పలువురు తల్లితండ్రుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను పెంపొందించే దిశగా విద్యాశాఖలో తాత్కాలిక పద్దతిన 2004-05,2006-07,2012-13 విద్యా సంవత్సరాలలో కేజీబీవీ లతో పాటు ఆయా విద్యాలయాల్లో టీచింగ్,నాన్-టీచింగ్,సూపర్‌వైజరీ కేడర్లు,కార్యాలయ సిబ్బంధిని అత్యవసర పద్దతిన నియ మించుకున్నాయి.ఇది వరకు రాజీవ్ విద్యా మిషన్(ఆర్వీఎమ్) పేరిట సర్వశిక్ష అభియాన్ అందరూ చదవాలి.. అందరూ ఎదగాలి అన్న నినాదంతో సర్వశిక్షా అభియాన్ చక్కగా పనిచేసింది. దీన్నే కొద్ది మార్పుతో సర్వ శిక్షా అభియాన్‌కు బదులు సమగ్ర శిక్షా అభియాన్ పేరిట మహబూబ్‌నగర్ జిల్లాలో మెసెంజర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు,మండలస్థాయిలో ఎంఐఎస్ కోఆర్డినేటర్లు,సీఆర్‌పీలు,కేజీబీవీలలో పీఆర్‌టీలు,ఎస్‌ఓలు,మండలంలోని కేజీబీవీలో జూనియర్ కళాశాలలో పీజీ సీఆర్‌టీలు మొత్తం 600మందిదాకా వివిధ హోదాలలో పనిచేస్తున్నారు.ఇంతవంకు బాగానే ఉన్నా ఏళ్ల తరబడి ఎస్ఎస్ఎ లలో వివిధ హోదాలలో పనిచేసే టీచింగ్,నాన్ టీచింగ్, సూపర్‌వైజర్ కేడర్ ఉద్యోగులు తాత్కాలికంగానే పనిచేస్తున్నారు.వారి వారి హోదాల బట్టి రు.7వేల నుంచి రు.32వేల వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు చెల్లిస్తున్నాయి.అయితే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రెగ్యులరైజ్ చేయాలని,రెగ్యులర్ చేసే వరకు కనీసం పే స్కేల్ అమలు చేయాలని,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రు,పది లక్షలు,ఆరోగ్య బీమా రు.5లక్షలు కల్పించాలని,ప్రభుత్వ నియామకాల్లో ఎస్ఎస్ఎ ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని,61ఏళ్లు నిండిన ప్రతి ఎస్ఎస్ఎ ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రు.25లక్షలు ఇవ్వాలనే ప్రధాన డిమండ్లతో సమగ్ర శిక్షా అభియాన్ ఎస్ఎస్ఎ ఉద్యోగులు జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం ఎదుట గత పక్షం రోజుల నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు.ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు పలు ఉపాధ్యాయ సంఘాలు,పలు పార్టీల నేతలు సమ్మె శిబిరానికి వచ్చి సంఘీభావం తెల్పుతూ తమ సంపూర్ణ మద్దతులు ప్రకటిస్తున్నారు.అయితే ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమ్మె గతేడాది సెప్టెంబర్ నెలలో వరంగల్ జిల్లా హనుమకొండలో 16రోజుల నిరవధిక సమ్మె చేశారు.ప్రతిపక్ష హోదాలో,టీపీసీసీ అధ్యక్షుని హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి శిబిరాన్ని సందర్శించి సమ్మెకు తన మద్దతు తెల్పుతూ తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్ఎస్ఎ సమస్యలు తీరుస్తానని హామి ఇచ్చినట్లు ఎస్ఎస్ఎ ఉద్యోగులు చెబుతున్నారు. అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా తమ హామీలేవి సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సమ్మె శిబిరాన్ని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి హర్షవర్ధన్‌రెడ్డితో పాటు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్‌నగర్ ఎంపి డీకే అరుణ సందర్శించి ఎస్ఎస్ఎ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన కొర్కెలకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.



సమ్మె కారణంగా తాళం పడిన భూత్పూర్ ఎమ్మార్సీ భవనం



సమ్మెకు సంఘీభావం తెల్పుతున్న ఎంపి డీకే అరుణ

### ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నాం



**ఎస్ఎస్ఎ ఉద్యోగులు,టీచింగ్.నాన్ టీచింగ్ సిబ్బంధి సమ్మెలో ఉన్నందున కేజీబీవీ విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామని భూత్పూర్ మండల విద్యాధికారి ఉషారాణి అన్నారు.మండలంలోని వివిధ పాఠశాలల నుంచి ఇద్దరు-ముగ్గురు ఉపాధ్యాయుల్ని అనునిత్యం పంపుతూ విద్యకు అటంకం కల్గకుండా చూస్తున్నామని వివరించారు.**

*- మండల విద్యాధికారి ఉషారాణి*

# ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి:కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 24 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాల ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్, బీపీ, టీబీ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 182 మంది శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోగా 27మందికి డయాబెటిస్ నిర్ధారణ అయినట్లు, పదిమందికి బీపీ నిర్ధారణమైనట్లు, టీబి ఎక్స్‌రే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లేని శ్రీనివాసులు, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**నిర్మాణ యూనిట్లను నెలకొల్పేందుకు మహిళలు ముందుకు రావాలి...**

మహిళా సమాఖ్య సభ్యులు, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొంది లాభదాయక వ్యాపారం చేసేందుకు ఇసుక, బూడిద, సిమెంట్ తో చేసిన ఇటుకల తయారి యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు రావాలని జిల్లా కల్కర్ ఆదర్శ్ సురభి నేడోక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రానున్న 5 సంవత్సరాల్లో దాదాపు 4.5 లక్షల ఇళ్లు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించబోతుందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి మున్సిపాలిటీలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకలు తప్పనిసరి స్థానికంగా లభించే మట్టి ఇటుకలు ఖరీదు కావడం, వాటి లభ్యత కూడా తగ్గిపోవడంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను సిమెంట్ లేదా బూడిదతో తయారు చేసిన ఇటుకలను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వాడేందుకు అనుమతించింది. అందువల్ల స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు, నిరుద్యోగ యువత ముందుకు వచ్చి ప్రతి మండలంలో కనీసం 3 సిమెంట్ ఇటుకల యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు రావాలని సూచించారు.యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి ఉన్న మహిళలు, యువత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# యాదవులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 24 ప్రభాతవార్త:** యాదవులకు అండగా ఉంటానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణ అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ కుల వృత్తులు ఒక్కటే జీవనాధారంగా కాకుండా ఉపాధి అవకాశాలు పెంచుకోవాలంటే తప్పక ఏదైనా ఒక నైపుణ్యాన్ని మన పిల్లలకు నేర్పాలి, వారికి మంచి విద్యను అందించాలి రానున్న నాలుగు సంవత్సరాలు మన మహబూబ్‌నగర్ ను ఎడ్యుకేషనల్ హబ్‌గాను, స్కిల్ డెవలప్మెంట్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి మన ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా ఉన్నారని, అందుకే మనకు ఇంజనీరింగ్ కళాశాలతో పాటుగాలా కళాశాల,నవోదయ స్కూల్‌మనకు వచ్చాయని, స్కిల్ డెవల ప్మెంట్ కోసం ఐటిఐ సెంటర్‌ను రూ.64కోట్లతో ఎటిసి సెంటర్‌గా మార్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఏదైనా ఒక స్కిల్స్ తప్పక మన పిల్లలు నేర్చుకొనే - మిగతా2లో..



యాదవ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

## ఏనుగు రూపంలో దూడ జననం

**బిజినేపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ప్రకృతి మనిషిని ఆశ్చర్యపరిచే విధంగా అరుదైన వింత సంఘటన గంగారం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన మల్లేపల్లి అంజన్ రెడ్డి బర్రెకు మంగళవారం ఏనుగు రూపంలో దూడ జన్మించింది. నమ్మశక్యం కాని వార్త ఆ ప్రాంతంలో వ్యాపించడంతో వింత దూడను చూసేందుకు గ్రామస్థులు క్యూ కట్టారు.ఎప్పుడో బ్రహ్మంగారు తన కాలజ్ఞానంలో చెప్పినట్లు అవి ఇప్పుడు నిజమవుతున్నాయి అంటూ మాట్లాడుకున్నారు. దూడ పుట్టినప్పుడు ఆరోగ్యంగా ఉన్నప్పటికీ పుట్టిన ముప్పై నిమిషాల్లోనే మృత్యువాత పడింది. గర్భంలోని పిండం సరిగ్గా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఇటువంటి సమస్య ఏర్పడినట్లు పశువైద్యాధికారులు పేర్కొన్నారు.



ఏనుగు రూపంలో జన్మించిన దూడ

## మర్రి జనార్దన్ రెడ్డిని పరామర్శించిన కేటీఆర్,హరీష్‌రావు

**- పరామర్శించిన ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు లతోపాటు పలువురు ప్రముఖులు సోమవారం తిమ్మాజీపేట మండలం నేరేళ్లపల్లి గ్రామంలో జనార్దన్‌రెడ్డి నివాసంలో ఆయన తండ్రి మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మర్రి జనార్దన్‌రెడ్డిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేటీఆర్, హరీష్‌రావు లతో పాటు మాజీ స్పీకర్ పద్మా దేవేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్‌యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వేంకటేశ్వర రెడ్డి, గువ్వల బాలరాజు, రాజేందర్, చల్ల ధర్మారెడ్డి, గండ్ర వెంకట రమణా రెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,గిడ్డంగుల శాఖ మాజీ చైర్మెన్ రజినీ సాయి చంద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వాల్య నాయక్, సీనియర్ నాయకులు దేవి ప్రసాద్, అభిలాష్ రావు, కరాటే రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు. పరామర్శించిన ఏపీ జితేందర్‌రెడ్డి మర్రి జనార్దన్ రెడ్డిని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. అదే విధంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మాజీ రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్, రవీంద్రకుమార్, కూసుకుంట్ల ప్రభాకర్, రాష్ట్ర నాయకులు రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఒంటెద్దు నర్సింహా రెడ్డి, చింతల వెంకటేశ్వరరెడ్డి లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు తదితరులు మర్రి జనార్దన్‌రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



నివాళులర్పిస్తున్న ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు తదితరులు

# బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల ప్రిన్సిపల్ మాకొద్దు



బీచుపల్లి నుండి ఎర్రవల్లి చౌరస్తాలో కాలినడకన వెళ్తున్న విద్యార్థులు



కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**బీచుపల్లి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి**
**20 కి.మీ.దూరం కాలినడకన విద్యార్థులు**
**వీరాపురం వద్ద విద్యార్థుల సమస్యలను**
**అడిగి తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే**
**కలెక్టర్‌ను కలిసి**
**సమస్యలను వివరించిన విద్యార్థులు**
**కలెక్టర్ హామీతో సంతృప్తి చెందని విద్యార్థులు**

**ఇటిక్యాల డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బీచుపల్లి రెసిడెన్షియల్ గురుకుల కళాశాల మరియు పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ విద్యార్థులను వేధిస్తున్నారని అలాగే అకారణంగా మమ్మల్ని కొడతారంటూ మెనూ ప్రకారం భోజనం అందడం లేదని ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మధ్యాహ్నం బీచుపల్లి గురుకుల పాఠశాల నుండి గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఇంటర్, టెన్త్, 9.వ తరగతి చదువుకున్న విద్యార్థులు దాదాపు 200 మంది దాకా కాలి నడకన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలీసులు గేటు మూసివేయడంతో అరగంట పాటు గేటు ముందు బైఠాయించారు అనంతరం విద్యార్థులు అందరిని కలెక్టర్ సమావేశాలలో కూర్చోబెట్టి అందులో 15 మంది విద్యార్థులను. పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను లోపలికి పిలిపించి జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ విద్యార్థుల సమస్యలను అడిగి స్వయంగా తెలుసుకున్నారు. అంతేకాక విద్యార్థులు చెప్పిన సమస్యలను కూడా ఉపాధ్యాయుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల కళాశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి రావాలని పాఠశాలలో ఇబ్బందులను అలాగే విద్యార్థుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ విద్యార్థులకు నచ్చచెప్పారు. సమావేశ అనంతరం బయటకు వచ్చిన విద్యార్థులు అందరూ ముక్తకంఠంతో ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కళాశాల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీచుపల్లి నుండి 20 కిలోమీటర్ల మేర కాలినడకన వచ్చిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలకు చెందిన రెండు బస్సులలో ఎక్కించి తిరిగి పాఠశాలకు విద్యార్థులను తీసుకువెళ్లారు. కలెక్టర్‌తో విద్యార్థులు మాట్లాడిన కలెక్టర్ ఇచ్చిన హామీతో విద్యార్థులు సంతృప్తి చెందలేదు. అంతకుముందు బీచ్ పల్లి నుండి కాలినడకన జిల్లా కేంద్రానికి వస్తున్న విద్యార్థులకు వీరాపురం సబ్ స్టేషన్ వద్ద గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెళ్తుండగా కారు దిగి విద్యార్థులు కాలినడకన కలెక్టర్‌ను కలిసేందుకు వెళుతుండగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్‌తో గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోన్లో మాట్లాడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకునేలా చూడాలని కలెక్టర్ తో మాట్లాడారు.

## ట్రాక్టర్ బోల్తా పడి విద్యార్థి మృతి

**బిజినేపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మంగనూరు గ్రామానికి చెందిన తిమ్మగాళ్ల మహేష్ (17) ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మహేష్ మావిళ్ళ బాలనాగయ్య కుమారుడు శివతోపాటు ట్రాక్టర్ పై బాల మషయ్య పొలం దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మహేష్ అక్కడికక్కడే మృతిచెందగా, డ్రైవింగ్ చేస్తున్న శివ ప్రాణాలతో బయటపడ్డాడు. తిమ్మగాళ్ల రాములు, శివలీల ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో వారి రోదన పలువురిని కంటతడి పెట్టించింది. మృతి చెందిన మహేష్ నాగర్ కర్నూల్ జూనియర్‌కళాశాలలోఇంటర్ చదువుతున్నాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.



బోల్తా కొట్టిన ట్రాక్టర్



మృతి చెందిన మహేష్ (ఫైల్)

## గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 24 ప్రభాతవార్త :** జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



గిరిజన భవన్ ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

## వంద శాతం మహిళలు స్వయం సహాయక సంఘాల్లో ఉండాలి :ఎంపిడిఓ

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** 18 సంవత్సరాలు పైబడిన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సదగోడు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీడీఓ మోహన్‌లాల్, ఐకెపి ఎపిఎం సైదులు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు. గ్రామంలో సర్వే నిర్వహించి వంద శాతం మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరేందుకు గ్రామస్థుల సహకారంతో కార్యక్రమం విజయవంతం చేసినట్లు ఎంపీడీఓ మోహన్ లాల్ తెలిపారు. గ్రామంలో నిర్వహించిన సర్వేలో 18సంవత్సరాల పైబడిన వారిని సర్వేలో గుర్తించి నమోదుచేయడం జరిగిందని ఐకెపి ఎపిఎం సైదులు వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌లాల్‌తో పాటు ఐకెపి ఎపిఎం సైదులు, పంచాయతీ కార్యదర్శి అల్లాజీ,సిసిలు మల్లేష్,జై హిందు, గోపాల్, బుక్ కీపర్లు అనసూయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**హాజరైన పాఠశాల డైరెక్టర్ అబ్దుల్ సత్తార్**

**మహబూబ్‌నగర్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** చదువుతోపాటు పలు రకాల వంటకాలను తయారు చేసిన స్థానిక కృష్ణవేణి టాలెంట్ పాఠశాల రాజేంద్రనగర్ బ్రాంచ్‌లో ఫుడ్ ఫెస్టివల్ ప్రదర్శన కంసేల్ మంగళవారం పాఠశాలలో నిర్వహించిన ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పేరెంట్స్ వివిధ రకాల ఆధునిక, సాంప్రదాయ వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. జంక్ ఫుడ్‌తో పోషకాలున్న ఆహారాన్ని మర్చిపోతున్న ప్రస్తుత తరుణంలో సాంప్రదాయ వంటకాల ప్రాధాన్యతను తెలిపేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ మహమ్మద్ ఏజాజ్ అలీ మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలతోపాటు అంతర్గత నైపుణ్యాలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఎంబి చర్చి గ్రౌండ్‌లో క్రిస్మస్‌వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా బేతాన్ని ఎంబి చర్చ్ పాస్టర్ ప్రశాంత్ మాట్లాడు తూ మానవజాతి సూచించిన దేవుడు ఒక్కడే అని మానవజాతి పాపాల రక్షణ కొరకు, మానవ జాతి నుంచి తప్పించడానికి వచ్చిన దేవుడు ఒక్కడే అని ఆ దేవుడు భూలోకానికి రావడమే క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,డా.కొత్త చిన్న జంగిరెడ్డి, బీసీ సెల్ మండల నాయకులు మడ్డి తిరుపతయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల నాయకులు చింత గాళ్ళ శ్రీనివాసులు, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, పాతుకుల రామచంద్రయ్య, బొల్లె వీరస్వామి, సంఘ సభ్యులు బెంజమిన్, మార్క్, నతానియల్, ముత్యాలు, బలరాం, ఆనందు, జోసెఫ్, ఇమ్మానియేల్, మల్లేష్, వరకుమార్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న పాస్టర్

## డిపిఓకు సమ్మె నోటీస్ అందజేత

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో నారాయణపేటజిల్లా డిపిఓ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి మాట్లాడుతూ ఈనెల 6న జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వారిని పెర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని 51 జీవో ను సవరించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వాన్ని కోరితే ఇప్పటివరకు స్పందించలేదన్నారు. గ్రామపంచాయతీ వర్కర్ల జేఏసీ నాయకులతో చర్చలు జరిపి వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం తీవ్ర ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, మహేష్, కాశప్పతో బాటు తదితరులు ఉన్నారు.



డిపిఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

## నిరంతరం ప్రజల కోసమే పనిచేశా

**పెబ్బేరు డిసెంబరు 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న మహిళ సంఘం భవనం కుల్చలేదని రెండో వార్డ్ కౌన్సిలర్ మంద అక్కమ్మ తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులను కొంతమంది మహిళా సంఘం నాయకురాలతో నన్ను అరెస్టు చేపించాలని తపన పడుతున్నారని, అది మీకు సాధ్యం కాదని ఆమె తెలియజేశారు. నేను చేసింది ప్రజల కోసమేనని, నిత్యం బాటసారుల కోసం రహదారి ఏర్పాటు భవనం ముందు ఉన్న "బాల్కనీ" మాత్రమే తీసివేశానని ఆమె తెలియజేశారు. అర్ధరాత్రి బిఆర్ఎస్ నాయకులాగా ప్రకృతి సంపదను కూల్చలేదని, నేను తప్పు చేశానో, బిఆర్ఎస్ నాయకులు తప్పు చేశారో, పెబ్బేరు చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద చర్చకు రెడీ అంటూ ఆమె బిఆర్ఎస్ నాయకులపై మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు కావాలని మహిళా సంఘం నాయకురాలను రెచ్చగొట్టి నాపై ప్రెస్ మీట్ పెట్టిస్తున్నారని పెబ్బేరు రెండవ వార్డ్ కౌన్సిలర్ అక్కమ్మ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వసంత,లలిత ,చిట్టెమ్మ ,ఉమా,సత్యమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ మంద అక్కమ్మ

# అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలి

**ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్**

**గద్వాల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** హోం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీ ప్రారంభమై జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. నడుచుకుంటూ ర్యాలీ గా వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య, పీసీసీ కార్యదర్శి శంకర్ లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పైన అనుచితమైన వ్యాఖ్యలు చేసిన హోంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని, దేశానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంతోష్,అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణలకి సంపత్ కుమార్, సరిత తిరుపతయ్య ,మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మెన్ లు కుర్వ హన్మంతు, దొడ్డప్ప, వైస్ చైర్మన్ శ్రీకాంత్, మాజీ చైర్మన్ సీతారామి రెడ్డిలు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మురళి, నరహరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు నల్లా రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్,ఇసాక్, భాస్కర్ యాదవ్, డిటిడిసి నర్సింహులు, శ్రీనివాసులు గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిర్మల్, బలిగేర నారాయణ రెడ్డి కలీం, అచ్చన్న గౌడ్, కృష్ణయ్య గౌడ్, యూసుఫ్, రంజిత్, తిమోజీ, ఆనంద్, సురేష్, పులిపాటి, అయ్యన్న, గనేష్ తో పాటు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తిలో..**

వనపర్తి క్రైమ్ డిసెంబరు 24 ప్రభాతవార్త : పార్లమెంటు నిండు సభలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ను తక్షణమే బర్తరఫ్ చేయాలని ఏఐసిసి, టి పి సి సి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాట్లాడుతూ అంబేద్కర్ ను ప్రపంచ దేశాలు మేధవి అని పేర్కొంటూ ఉంటే పార్లమెంటులో కేంద్రమంత్రి అమిత్ షా ఉద్దేశపూర్వకంగానే అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు, అమిత్ షా అహంకారపు మాటలు యువత్ దేశం గమనిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడిని చట్టసభలో అవమానించడం సరికాదన్నారు. అధికారం చేపట్టినప్పటి నుండి రాజ్యాంగం, లౌకికవాదం, ప్రజాస్వామ్యంపై దాడి చేయడం పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా పై చర్యలు తీసుకునేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలుపుతూ ఆయన వ్యాఖ్యలను ఖండిస్తూ వనపర్తి లో నేడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పుట్టపాగల మహేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ఎన్ జే బోయోజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, ఎండి ఖమూర్ మియా, మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, చీర్ల జనార్ధన్, కోళ్ల వెంకటేష్, గణేష్ గౌడ్ సత్య శిలారెడ్డి, రాములు యాదవ్, పర్వతాలు మన్యం తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ వినతిపత్రం ఇస్తున్న సంపత్, సరిత తిరుపతయ్య



కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు




జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారికి
వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**కళ్ళకు నల్ల గంతలతో ఏఐఎస్ఎఫ్ నిరసన**

**వనపర్తి టౌన్ డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ.7800 కోట్లకు పైగా ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌లో కళ్ళకు నల్లని గంతలు కట్టుకొని విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్,మాజీ విద్యార్థినేత గోపాలకృష్ణ మాట్లాడారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ వల్ల విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పాలకులు చూడటం లేదని,కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ బడుగు బలహీనవర్గాల విద్యార్థు లు ఫీజు రియంబర్స్మెంట్ పైనే ఆధారపడి ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు.గత ప్రభుత్వం బకాయిలను చెల్లించలేదన్నారు. విద్యా సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఫీజులు కట్టమని,కళాశాలల నుంచి పంపేస్తున్నారని,పాసైన విద్యార్థులకుపై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి ఒత్తిడిలో చదువులు సాగించలేకపోతున్నారని విమర్శించారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్లో 10,రాష్ట్ర బడ్జెట్లో 30నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాజీ విద్యార్థి నేత గోపాలకృష్ణ, చంద్రశేఖర్, మోహన్, అరవింద్,గణేష్,శివ,బన్నీ,చరణ్,కళ్యాణ్ మురళి,భాను,బాలు,ఓంకార్,యుగంధర్,చిన్న చరణ్ తదితరులు పాల్గొన్నారు.




కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

# యాసంగి పంటకు నీళ్లు వదలాలి

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎస్ఈ కి వినతిపత్రం**

**పెబ్బేరు డిసెంబరు 24 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలంలో మంగళవారం రోజు ఉమ్మడి పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎస్ఈ కి యాసంగి పంటకు నీళ్లు వదలాలని వినతిపత్రం ఇచ్చారు. నీళ్ల నియామకాలు అనే నినాదంతో రాష్ట్రాన్ని సాధించుకున్న. సాధించుకున్న రాష్ట్రంలో నీళ్ల కోసం కన్నీళ్లు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే హరిగోశపడతారని కేసీఆర్ అన్నట్లుగానే ఈ ప్రభుత్వ వ్యవహార శైలి ఉంది అని యాసంగి పంట కొరకు రైతులు నారు వేసుకున్నారని నీళ్ల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని నీళ్లు వస్తే నాట్లకు సిద్ధంగా ఉన్నారని అసలు నీళ్లు వస్తాయా రావా అనే సందిగ్ధంలో రైతులు ఉన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు కడుపు కొట్టొద్దని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అసమర్థత చర్యా అని వారు ఎద్దేవా చేశారు. సాగునీరు కోసం, రైతు రుణమాఫీ కోసం, రైతు భరోసా కోసం రైతుల పడుతున్న కష్టాన్ని వర్ణించలేమని రికార్డు స్థాయిలో వర్షాలు పడ్డ ఎడతెరిపిలేని వర్షాలు పడి పైనుండి వరద రావడం వల్ల చాలా దాదాపు 25 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని ఇరిగేషన్ బోర్డు సమావేశం పెట్టకుండా ఒక డిప్యూటీతో ఎలా ప్రకటన ఇప్పిస్తారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు దిలీప్ రెడ్డి, వనం రాములు, మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ,వైస్ చైర్మన్ కర్రేస్వామి,కౌన్సిలర్లు ఎల్లారెడ్డి, సుమతి, పార్వతి, బాబు, వేణు యాదవ్, వెంకటేష్, వడ్డే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



యాసంగి పంటకు నీళ్లు కోసం
ఎస్ఈ కి వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

# ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండ్ల దేవన్ననాయుడు

**వనపర్తి టౌన్ డిసెంబరు 24 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా వనపర్తి పట్టణానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు కాంగ్రెస్ నేత మండ్ల దేవన్న నాయుడు నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర చైర్మన్ డా" చిమ శ్రీనివాస్ మండ్ల దేవన్న నాయుడుకు నియామక పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం కొరకు 2002 నుండి ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొని కీలకపాత్ర వహించి ఎన్నో కష్ట కష్టాలకు ఓర్చుకొని ఉద్యమంలో పాల్గొన్నందుకు రాష్ట్ర కమిటీ గుర్తించి దేవన్న నాయుడును వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిందనీ ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తన జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తన నియమకానికి సహకరించిన వనపర్తి జిల్లా ఉద్యమకారులకు, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డా. చీమ శ్రీనివాస్,రాష్ట్ర కన్వీనర్ వనపర్తి గద్దర్ రాజారామ్ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి సహకారంతో ఉద్యమకారుల ఐక్యత హక్కుల సాధన కోసం మరింత కృషి చేస్తానని దేవన్న నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షి టీం పోలీసులు బాలరాజ్, చిన్నయ్య అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు మంగళవారం నారాయణపేట, సింగారం గేట్ దగ్గర ఉన్న సోషల్ వెల్ఫేర్ స్కూల్ మరియు కళాశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రతగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. వేధింపులకు గురైతే షి టీమ్ పోలీసులకు సెల్ నెంబర్ 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల సమయం వృధా తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువుపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులు ప్రతిరోజు క్రీడలు ఆడాలని క్రీడలు ఆడడం వలన శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని చదువుపై దృష్టి సారించగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# నీటి సమస్యను తీర్చిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి క్రైమ్ డిసెంబరు 24 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 7వ వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని వార్డు ప్రజలు కౌన్సిలర్ నక్క రాములుకు సమాచారం ఇచ్చారు. నీటి సమస్యను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బోర్ వెల్ ను పంపించి రెండు బోర్లు వేయించడం జరిగిందనీ స్థానిక కౌన్సిలర్ తెలిపారు. వార్డు ప్రజలు కౌన్సిలర్ నక్క రాములు సంతోషం వ్యక్తం చేస్తూ నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వక్ఫ్ బోర్డ్ నెంబర్ రేష్మ బేగం, వసీం, అస్లం, జాంగిర్, శీను, బేకరీ శ్రీనివాసులు, నిరంజన్ యాదవ్, ఆంజనేయులు, వెంకటయ్య, అంజనమ్మ, నిమ్మకాయల పద్మ, రాములమ్మ, అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

## భూ భారతి ఓ చరిత్రాత్మకం

**ఐఎన్‌టియుసి తాలుక అధ్యక్షుడు మహబూబ్ అలీ**

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** భూభారతితో రైతులకు మేలు జరుగుతుందని భూభారతి చట్టం తీసుకురావడం ఓ చరిత్రాత్మకమనీ అచ్చంపేట తాలుక ఐఎన్‌టియుసి తాలుక అధ్యక్షుడు మహబూబ్ అలీ అన్నారు. గత ప్రభుత్వం 2020లో ధరణి పేరిట రైతులను ఎంతో మోసం చేసిందని ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకురావడానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో అమలు చేయడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా భూ భారతి చట్టం అమలు కావడానికి కృషి చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ స్థల పరిశీలన



పభుత్వ స్థలం గురించి రికార్డు పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

**ఉప్పునుంతల, డిసెంబరు 24 ప్రభాతవార్త :** మండలంలోని కంసానిపల్లి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఇందిర మహిళ నిర్మాణం కోసం స్థల సేకరణ చేపట్టారు. మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సుజాత ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేశారు. ఈ సర్వేలో ఆర్ ఐతోపాటు సర్వేయర్, గ్రామస్తులు రామకృష్ణ, మాగాణి శ్రీనివాసులు ఉన్నారు.

## కాంగ్రెస్ మాజీ ఎంపీపీకి నివాళులు అర్పించిన మక్తల్ ఎమ్మెల్యే

**కృష్ణ, డిసెంబరు 24 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం, గుడేబల్లూరు గ్రామానికి చెందిన, కాంగ్రెస్ మాజీ ఎంపీపీ అంజనమ్మ అనారోగ్యం కారణంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించి ఆమె ఎంపీపీగా చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నివేదితలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొత్తకోట డిసెంబరు 24 ప్రభాతవార్త :** కొత్తకోట పట్టణ కేంద్రంలోని నివేదిత పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏంజల్స్, మరియమ్మ, శాంటాతాత వేషధారణలో పాల్గొన్నారు. యేసు క్రీస్తుబోధనలను ఉపాధ్యాయులు వివరించారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. శాంటాతాత క్రిస్మస్‌సందర్భంగా విద్యార్థులకు నృత్యం చేస్తూ చాక్లెట్స్ పంచడం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఏఓ బాలకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ వీణ, కోఆర్డినేటర్ స్వప్న, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**రికవరీ ఫోన్లను బాధితులకు**

## అందజేసిన ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి

**పెబ్బేరు డిసెంబరు 24 ప్రభాతవార్త :** పెబ్బేర్ పట్టణానికి చెందిన భాస్కర్, నజీం, బాలచందర్, శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన భాస్కర్, గద్వాలకు చెందిన జమ్మన్న తమ తమ ఫోన్లను పోగొట్టుకొని సిఈఐఆర్ అప్లికేషన్ లో కంప్లైంట్ చేయగా పెబ్బేర్ ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఫోన్లను కనిపెట్టి బాదితులకు అప్పగించడం జరిగింది. ఫోన్ తీసుకున్న బాధితులు పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి కానిస్టేబుల్ కు ధన్యవాదాలు చేశారు తెలియజేశారు. దొంగతనంలో గాని ఫోన్లో రికవరీ గాని చాలా నిక్కచ్చిగా పెబ్బేర్ పోలీసులు పనిచేస్తున్నారని బాధితులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాసులు కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

## యాదవులకు అండగా ఉంటా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

విధంగా మనం దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ నర్సింహులు, శాంతన్న యాదవ్, లక్ష్మీయాదవ్, వెంకటయ్య యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అనిల్ యాదవ్ రవికుమార్ యాదవ్, చందు యాదవ్, చుక్కయ్య యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, రాజు యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**బాలానగర్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కేంద్ర మంత్రి అమిత్ షా భారత రాజ్యాం గాన్ని రచించిన అంబేద్కర్ పట్ల అవమాన కరంగా పార్లమెంటులో సంభాషించడం సిగ్గు చేటని ప్రవీణ్ కుమార్ యాదవ్ అన్నారు. మంగళవారం ఈ మేరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చి నిరసన, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిం దని జడ్చర్ల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌యాదవ్ తెలిపారు. ఏఐసీసీ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి పిలుపు మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్ జిల్లా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతి నిధులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ప్రవీణ్ కుమార్‌యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసిబడుగు బలహీన వర్గాలలో వెలుగులు నింపిన అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి పదవిలో ఉన్న అమీత్‌షా దళిత వర్గాల మనోభావాలను దెబ్బ తీశారని ఆరోపించారు. అమిత్‌షా వెంటనే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, అలాగే బిజెపి నుంచి అతన్ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే డీసీసీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి నిరసన తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

**కొత్తకోట డిసెంబరు 24 ప్రభాతవార్త:** డా. బి.ఆర్.అంబేద్కర్‌ని అవమానపరిచిన కేంద్ర మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలని న్యాయవాది దేవరకద్ర నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మునగారి కృష్ణ డిమాండ్ చేశారు. కొత్తకోట లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి నాయకులు ఒకరేమో రాజ్యాంగాన్ని మారుస్తామని అన్నారు. మొన్నటికి మొన్న పార్లమెంట్ సమావేశంలో బీజేపీ పార్టీ కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను వ్యంగంగా మాట్లాడారు అని మండిపడ్డారు. బహుజనుల పైన కేంద్ర మంత్రి అమిత్‌షా ఎంత కక్ష కట్టి ఉన్నారో ఆయన మాట్లాడే మాటల్లో అర్థమవుతుందని మంత్రి వ్యాఖ్యలు దేశ ప్రజలను అవమానించే విధంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే అమిషాను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమీషా రాజ్యసభలో మాట్లాడుతూ ఇటీవల అందరికీ అంబేద్కర్ పేరుఉచ్చరించడం ఫ్యాషన్ అయిపోయిందని అనడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా అంబేద్కర్ బదులు దేవుని తలుచుకొని ఉంటే స్వర్గంలో చోటు దక్కేది అని వ్యంగంగా మాట్లాడడం దుర్మార్గమైన చర్య అని, వెంటనే అమిత్ షా ని బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. అంబేద్కర్ అంటే ఫ్యాషన్ కాదు అంబేద్కర్ నిరంతరం, ఈ భూమి ఉన్నంతకాలం ప్రజలకు స్ఫూర్తిదాత అని అన్నారు. మనుస్మృతిని నమ్మేవారు తప్పకుండా అంబేద్కర్‌ని వ్యతిరేకిస్తారు "అని అమిత్‌షా అనడం దుర్మార్గం అని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు పవిత్ర గ్రంథంతో సమానమని, ఆయన గురించి అంత అవమాన కరంగా మాట్లాడడానికి అమిత్ షాకు ఎంత ధైర్యం అని వారు విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని, లేనిచో దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉద్యమాలు జరుగుతాయని హెచ్చరించారు.




నిరసన తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

**ధన్వాడ డిసెంబరు 24 ప్రభాతవార్త:** బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే బీజేపీకి అంత విషం ఎందు కని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు. అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై, బీఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని విమర్శించారు. పార్ల మెంటు సాక్షిగా అంబేద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా మాట్లాడితే ప్రధాని మోడీ ఎందుకు మాట్లా డడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవి అంబేద్కర్ బిక్షనే అన్న విషయం మరిచిపోరాదన్నారు. మోడీకి అంబేద్కర్ పట్ల, రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న అమిత్‌షాను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేసి దేశప్రజలకు క్షమాపణచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా ఇంచార్జీ వెంకటేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి బండారి చంద్రశేఖర్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు ఎర్ర హన్మంతు, మక్తల్ అసెంబ్లీ ఇంచార్జీ పాలెం వెంకటయ్య, అధ్యక్షులు గువ్వల తిరుపతి, సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్, పేట మండల అధ్యక్షులు రమేష్, బీఎస్పీ నాయకులు గౌతం, సయ్యద్ మహమూద్, అజయ్, రాము, చెన్నయ్య, హన్మంతు, వీరన్న, రాజు, రవి యాదవ్, అరవింద్, జడల బాల్‌రాజ్, మక్తల్ మండల అధ్యక్షులుపరుశురాం, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, తిరుపతి, భీములు, కృష్ణ పాల్గొన్నారు.

## జీవిత బీమా తోనే జీవితాలకు ధీమా

■ పోస్టల్ సబ్ డివిజన్ అధికారి సృజన్

**తెలకపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** జీవిత బీమాతోనే భవిష్యత్తులో కుటుం బాలకు జీవితాలకు భరోసా ఉంటుం దని నాగర్‌కర్నూల్ సబ్ డివిజన్ అధికారి సృజన్ నాయక్ అన్నారు. మంగళవారం పోస్టల్‌శాఖ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సృజన్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు హెల్త్ ఇన్సూరెన్స్‌పై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని దీనికోసం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో హెల్త్ ఇన్సూరెన్స్ ప్రారంభిస్తు న్నదని ఆయన అన్నారు. దీనిని ప్రజల సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఒక సంవత్సరం కాలం ప్రీమియం 2200 ఉంటుందని ఇంట్లో నలుగురు సభ్యులకు 15 లక్షల వరకు వర్తిస్తుందని ఆయన అన్నారు. 18సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు ఉన్నవారు పాలసీ తీసు కోవచ్చని ఆయన తెలిపారు. పాలసీ చేసిన 30 రోజుల తర్వాత ఇది వర్తిస్తుందని మిగతా ప్రవేట్ పాలసీలకన్న పోస్టల్ డిపార్ట్మెంట్ పాలసీ ఎంతో తక్కువగా ఉంటుందని దీన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. అవగా హన కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది నాగర్ కర్నూల్ పోస్టల్ సబ్ డివిజనల్ అధికారి సృజన్‌నాయక్ ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ యశస్వి ఎంఓలు మహిమూద్ ఖాన్, జగన్‌గౌడ్, బిపియంలు శంకరయ్య, పి.రాములు, రమాదేవి మల్లేష్, వెంకటమ్మ, ఇందిరమ్మ, బి. రాములు తదితరులు పాల్గొన్నారు.




ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తపాల అధికారులు

## పాలెం వెంకన్నను దర్శించుకున్న తోటపల్లి కుటుంబ సభ్యులు

**బిజినపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** పాలెం శ్రీఅలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవా లయంలో మంగళవారం శ్రీతోటపల్లి సుబ్రమణ్యం శర్మ కుటుంబ సభ్యులు వరలక్ష్మి, వేణు గోపాల శర్మ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజచార్యులు పూలమాలలు వేసి శాలువాలతో వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం తోటపల్లి సుబ్రమణ్యం కూతురు, అల్లుడు పాలెం అభివృద్ధి ప్రదాత సుబ్బయ్య గ్రామాన్ని సామాజిక ప్రపంచానికి తెలిసేలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల లు, బస్టాండ్. పోస్టాఫీసు, ఆసుపత్రి, అగ్రికల్చర్ కళాశాల కొన్ని వేల కుటుంబాలకు ఉపాధిని కల్పించారు అన్నారు. ఇలా ఎన్నో సామాజిక సేవాలను అందించారని వారిని తలచుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ధనుర్మాస పూజలలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని కీర్తించడం, సేవించడం గొప్పవిషయం అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జయంత్, శుక్ల, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

**చిన్నచింతకుంట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండలంలోని లాల్‌కోట చౌరస్తా సమీపంలోని గౌతమి మోడల్ హైస్కూల్‌లో సైన్స్ దినోత్సవం, జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థుల తమ తల్లిదండ్రుల ముందు తమ విజ్ఞానానికి సంబంధించిన ప్రయోగాలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో ఉపయో గపడతాయని జిల్లా ట్రస్మా అధ్యక్షులు లక్ష్మణ్, మండల విద్యాధికారి జిహెచ్‌ఎం మురళీకృష్ణ అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**మక్తల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** గుడిగండ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వై. అవినాష్, శృతి దంపతుల పెండ్లి రోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుడైన వై. చంద్రకాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు భవిష్యత్తులోనూ పాఠశాల అభివృద్ధి కోసం తమ వంతు సహాయం అందిస్తామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హిమబిందు, గ్రామస్తులు శ్రీనివాస్‌గౌడ్, నర్సి రెడ్డి, సీపీ. తిరు పతి, ఏ.రవికుమార్, భరత సింహారెడ్డి, హనుమంతు టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించాలి

◆ నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలం

**నారాయణపేట టౌన్, డిసెంబరు24 ప్రభాతవార్త :** వినియోగ దారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ బెన్ షాలం అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కులదినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అమలులోకి వచ్చిందని అలాగే వినియోగుదారు ల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పని చేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పని చేయాలని సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్‌లో అర్జీ దాఖలు చేసి న్యాయపరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. వినియోగదారుల హక్కులు, చట్టాలపై అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టలని అన్నారు. వినియోగదారులు ఎక్కడ కూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని నకిలీ వస్తువులమోసాల నుండిబయట పడాలంటే వినియోగ దారులలో చైతన్యం అవసరమని అన్నారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై అధికారి సుదర్శన్, డిఈఓ గోవింద్‌రాజ్, డిప్యూటీ సీఈవో జ్యోతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

# ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చు : వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 24 ప్రభాతవార్త:** వినియోగదారులు తమ హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. డిసెంబర్ 24 జాతీయ విని యోగదారుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని పౌరసరఫరాల అధికారి కార్యాలయంలో వినియోగదారులకు హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిజిటల్ విధానం ద్వారా వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చని, అదేవిధంగా వర్చువల్ హియరింగ్ ద్వారా సకాలంలో సత్వర న్యాయం పొందవచ్చు అని చెప్పారు. ఈ సేవల విషయంలో అందరూ అవగాహన కలిగి వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డిఎం రమేష్, ఇతర అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు

## సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు పంపించాలి : రెవెన్యూ అదనపు కలెక్టర్



ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలిస్తున్న రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ. వెంకటేశ్వర్లు

**చిన్నంబావి డిసెంబరు24 ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశిం చారు. మంగళవారం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ, అమ్మాయిపల్లి గ్రామాల్లో ఐ.కే.పి, సహకార సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించి పరిశీలించారు. ధాన్యం సేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, తేమ, తాలు, చెత్త లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను సూచించారు. సేకరించిన ధాన్యాన్ని నిర్దేశించిన మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని, అదేవిధంగా ఆన్లైన్ లో నమోదు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. అకస్మాత్తుగా వచ్చే వర్షాల నుండి ధాన్యానికి రక్షణ కల్పించే విధంగా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

■ ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల డిసెంబరు24 ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 15వ రోజు నిరవధిక సమ్మెకు గొంగళ్ళ రంజిత్ కుమార్ మంగళవారం మద్దతు తెలిపారు. గత 15 రోజుల నుండి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నటువంటి నిరవధిక సమ్మెలో భాగంగా మంగళ వారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రాజీవ్ మార్గ్ రోడ్డులో చేస్తున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు న్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 20వేల మంది జిల్లాలో 455మంది వివిధ స్థాయిలలో కాంట్రాక్టు పద్ధతిలో చేస్తు న్నా సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని అన్నారు. గత 18 సంవత్సరాల నుండి విద్యారంగంలో సేవ చేస్తున్నటువంటి వీరి న్యాయబద్ధమైన డిమాండ్ ను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెగ్యులరైజ్ చేస్తా మన్న హామీని నెరవేర్చాలని అన్నారు. ఇప్పటికే కే.జీ.బీ.వీ, యు.ఆర్.ఎస్ పాఠశాలల్లో విద్యాబోధన కొనసాగకపోవడంతో బడు గు బలహీన వర్గాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు ఆహ్వానించి వీరి డిమాండ్ ను నెరవేర్చాలని అన్నారు. స్థానికంగా ఉన్నటువంటి కలెక్టర్ న్యాయబద్ధమైనడిమాండ్ నురాష్ట్ర ప్రభుత్వానికి నివేదిం చాలని, అలాగే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని, అవసరమైతే కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికైనా సిద్ధం కావాలని అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి మీ యొక్క న్యాయబద్ధమైన డిమాండ్ల సాధనకై మీవెంట నడుస్తుందని అన్నా రు. జిల్లాలో సుమారు 455మంది ఉద్యోగులు గత 15 రోజుల నుంచి రోడ్లపై టెంట్లు వేసుకొని సమ్మె చేస్తున్న ఇప్పటిదాకా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం గర్హనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు హుస్సేనప్ప, మహిళా అధ్యక్షు రాలు ఎస్పీ ప్రణీత జనరల్ సెక్రెటరీ గోపాల్ తదితరులతోపాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు నాయకులు విష్ణు, చిన్నరాముడు, బలరాంనాయుడు, వెంకట్‌రాములు, మల్దకల్, లక్ష్మ న్న, భూపతి గోపాల్, ఆశన్న, మీసాల కిష్టన్న, అమ్రేష్ పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న రంజిత్ కుమార్

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**మక్తల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామానికి చెందిన మెకానిక్ జట్రం హనుమంతు మంగళవారం అనా రోగ్యంతో మృతి చెందారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో జక్లేర్‌కు చెందిన యోగి రమణ అంత్యక్రియల నిమిత్తం మృతుడి కుటుంబానికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. నర్వ యాదిరెడ్డి, మెకానిక్ అంజి, కుమ్మరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** నారాయణపేట మండల పరిధిలోని ఎక్లాస్‌పూర్ గ్రామం మారెమ్మ దేవాలయం పున: నిర్మాణం పనులను మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం రూ.5లక్షలు అందజేయడం జరిగింద న్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా ప్రధాన రహదారిపై నారాయ ణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉపయోగించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని, కార్లఅద్దాలకు బ్లాక్ ఫిలిమ్స్ ఉండరాదు అని సూచించారు. వాహనాలు నడిపే సమ యంలో వాహనానికి సంబంధించిన ఆర్‌సి డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూ రెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడప రాదని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. త్రిబుల్ రైడింగ్‌లో వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపరాదని సూచించారు. ఆటో లలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని, రోడ్డు భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎఎస్సై తెలిపారు.





పెద్దదిన్నెలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ నరేందర్

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన అధికారులు

**ఇటిక్యాల డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు గాను గ్రామాలలో కొత్త పది రోజుల నుండి చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మంగళవారం ఆర్ఐ భీమ్‌సేన్ రావుతో కలిసి తహసీల్దార్ నరేందర్ పెద్దదిన్నెలో సర్వేను పరిశీలించారు. అలాగే ఎర్రవల్లిలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే29 గ్రామ పంచాయతీలలో పంచాయతీ కార్యద ర్శులు నిర్వహిస్తుండగా ఇప్పటివరకు 44 సర్వే పూర్తి అయిన ట్లు ఎంపీడీవో తెలిపారు. అంతేకాక ఇందిరమ్మ ఇండ్ల సర్వేకు సర్వర్ సమస్యలు తలెత్తుతుండడంతో ఇంటి యజమాని ఇంటి యజమాని వివరాలను ఫోన్లోని యాప్ ద్వారా నమోదు చేస్తున్న సమయంలో ఇంటి ముందు భాగం, పైకప్పు, బయటి భాగం, ఇల్లు కట్టుకునే స్థలంవద్ద ఫోటోలు తీసి యాప్‌లో అప్లోడ్ చేయా ల్సి ఉండగా గ్రామాలలో ఇంటర్నెట్ సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడం, యాప్‌సర్వర్ సతాయింపు వంటివి చోటు చేసుకుం టుండడంతో ఇందిరమ్మ ఇండ్ల సర్వే నెమ్మదిగా కొనసాగుతుంది.

## గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన అధ్యక్షుడుగా నరసింహ

**నారాయణపేట టౌన్, డిసెంబరు24 ప్రభాతవార్త:** నారాయ ణపేట జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ నూతన జిల్లా అధ్యక్షుడి గా కోటకొండ ఎదురింటి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కోస్గి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా మూడో మహాసభ జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేస్తామన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అందరూ ఐక్యంగా ఉండాలని పోరాటంతోనే సమస్యలు పరిష్కార సాధ్యమన్నారు.

## బంగారు దుకాణంలో చోరీ

**ఖిల్లాఘణపురం డిసెంబరు24 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఓ బంగారు దుకాణంలో చోరీ జరిగిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన నారాయణదాసు తన తమ్ముడు శివకుమార్‌కు ఆరోగ్యంబాగా లేకపోవడంతో సోమ వారం ఉదయం 10 గంటలకు ఎస్వీఎస్ ఆస్పత్రి మహబూ బ్‌గర్‌కు వెళ్లి చికిత్స చేయించారు. ఈనెల 23వ తేదీ సాయం త్రం ఏడు గంటలకు తిరిగి వచ్చి తన షాపును పరిశీలించి ఇంటికి వెళ్లాడు. మంగళవారం రోజుఉదయం 8గంటలకు దుకా ణానికి వెళ్లి తలుపుతాళం విరిగినట్లు దుకాణంలోని వస్తు వులు చెల్లాచెదురుగాఉన్నట్లు గమనించాడు. తన షాపులో ఉన్న వస్తు వులను తనిఖీ చేయగా 14 గ్రాముల బంగారం, 615 గ్రాముల వెండిచోరీకి గురైనట్లు గుర్తించాడు. చోరీ జరిగిన సంఘటన విషయమై స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌గౌడ్ తెలిపారు.

## కొనసాగుతున్న న్యాయవాదుల దీక్ష

**గద్వాల డిసెంబరు 24 ప్రభాతవార్త:** న్యాయవాదుల నినాదం కొనసాగుతున్నది. మంగళవారం నాటికి ఈ దీక్షలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. సీనియర్ న్యాయవాదుల ఇస్మాయిల్, సుధాకర్, రాధాకృష్ణారెడ్డి, జూనియర్ న్యాయవాదులు బి నర సింహులు, తెలుగు తిరుమలేష్ దీక్షలో కూర్చున్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామి రెడ్డి, రవి ప్రకాష్ గౌడ్, శివప్రియా, ఇక్బాల్ పాషా, మురళిధర్, ఖాజా మైనద్దీన్ తదితరులు ఉన్నారు. వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు ఈ నిరసన దీక్షలకు మద్దతు పలుకుతున్నాయి.

## ఖో ఖో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**కృష్ణ, డిసెంబరు24 ప్రభాతవార్త:** ఈనెల 19న నిర్వహించిన సీఎం కప్ పోటీల విభాగంలో, కృష్ణ మండలం, కున్సీ గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు జిల్లాలో రెండో స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు తనుజ, మేఘన, నందిని, సనా ఎంపిక వ్వడం జరిగింది. ఈ విద్యార్థులు ఈనెల 27 నుండి వరంగ ల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పిడి సౌమ్య తెలిపారు. ఈ సందర్భంగా జిహెచ్‌ఎం సంతోష్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## అమ్మాపూర్‌లో బాలుడు అదృశ్యం కేసు నమోదు



అదృశ్యమైన బాలుడు (ఫైల్)

**చిన్న చింతకుంట, డిసెంబరు24 ప్రభాతవార్త:** మండల పరిధి లోని అమ్మాపూర్ గ్రామంలో ఆరు సంవ త్సరాల బాలుడు అదృశ్యమైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామా నికి చెందిన వడ్డే ఎర్ర మద్దెల దశరథ్ కుమారుడు అ ఖిల్ తమ ఇంటి ముందు ఆడు కుంటూ కనిపించకుండా పోవడంతో చుట్టుపక్కల వెతికిన కనిపించకపోవడంతో తండ్రి దశరథ్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. బాలుడు ఆడుకుంటున్న సమయంలో ఆకుపచ్చ చొక్కా, నీలం పాయింటు ధరించి ఉన్నాడని, సుమారు రెండు అడుగుల ఎత్తు ఉంటాడని ఎస్ఐ తెలిపారు. అదృశ్యమైన బాలుడు కనిపి స్తే చిన్నచింతకుంట పోలీస్‌స్టేషన్ నం.871265 9354, సిఐ సర్కిల్, భూత్పూర్ నం.8712659316కు ఫోన్ చేసి సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

## ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలంటూ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పార్కు వద్ద చేపట్టిన సమ్మె మంగళవారంతో 13వ రోజు చేరుకుంది. సమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలిపారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బిఎస్పి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, చంద్రశేఖర్, తిరుపతి, వెంకటయ్య, టిఎస్ సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, విశ్వనాథ్‌లు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలన్నారు. సమగ్రశిక్ష ఉద్యోగుల సమ్మె కారణం గా విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో రాజశేఖర్, శివకుమార్, వెంకట్రాములు, గౌరమ్మ, నారా యణ, రాములు, లక్ష్మి, మహేశ్వరి, కవిత, వెంకటప్ప, కృష్ణ కుమార్, సాయిబన్న, శశికాంత్, రవి, మనోహర్ ఉన్నారు.

## బెతెస్ట గాస్పెల్ ఏంబి చర్చిలో వస్త్రాల పంపిణీ



**బిజినేపల్లి డిసెంబరు24 ప్రభాతవార్త:** మంగనూరు గ్రామంలో బేతేస్థ గాస్పెల్ ఎంబి చర్చిలో మంగళవారం నాడు క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని వ్యవస్థాపకులు సిపి సైమన్ కుటుంబ సభ్యులు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో చర్చిలోపే ప్రకాష్, పెద్ద సిఆర్ సుధాకర్‌లు 80 మంది వివిధ గ్రామాలచిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని బుధవారం చర్చిలో క్రిస్టమస్ సామూహిక ఆరాధన, గీతాలాపన, జన్మదినసందేశం, కేకు కటింగ్, క్యాండిల్ సర్వీస్ నిర్వహిస్తున్నట్టుతెలిపారు. కార్యక్ర మంలోసి. జయరాజ్, నవీన్, పరశురామ్, రాము, గ్రేస్, వాయి లేటమ్మ, దాయమని, రహేలమ్మ, చిన్నారులు పాల్గొన్నారు.

## భూత్పూర్ సాహితీలో క్రిస్మస్ వేడుకలు

**భూత్పూర్, డిసెంబరు24, ప్రభాతవార్త:** బుధవారం నిర్వహించే క్రిస్మస్ డేను పురస్కరించుకుని భూత్పూర్ పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెప్ట్‌స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముంద స్తుగా క్రిస్మస్ వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాల ఆవరణలోక్రిస్మస్ ట్రీనేర్పాటు చేసి సంబురాలు నిర్వ హించారు. చిన్నారులుమేరీమాత, క్రిస్మస్‌తాత వేషధా రణలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కర స్పాండెంట్ సత్యనారాయణ (సత్యం)తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని చిన్నారుల్ని అభినందించారు.



## ఖాళీగా నీటి తొట్లు.. వెనుదిరుగుతున్న మూగజీవులు

-శేర్పల్లి వద్ద దాహార్తితో అల్లాడుతున్న పశువులు



శేర్పల్లి(బి) వద్ద హైవేపై దాహార్తి కోసం అల్లాడుతున్న గోమాతలు

**భూత్పూర్, డిసెంబరు 24,ప్రభాతవార్త:** నీటి తొట్లలో నీరు లేకపోవడంతో పశువులు నీటి కోసం తొట్లవరకు వచ్చి వెనుదిరిగి దాహార్తిని తీర్చుకోలేక నిరాశతో వెనుదిరిగి వెళ్లడం పలువురిని అబ్బురపరుస్తోంది. వివరాల్లోకి వెళితే నోరులేని మూగజీవులైన పశువుల దాహార్తి కోసం, ప్రయాణీకులు, లారీలు, ఇతర వాహనదారుల అవసరాల నిమిత్తం ముఖ్యంగా నోరులేని పశువుల దాహార్తిని తీర్చేందుకు కొంత మంది దాతలు ఐదేండ్ల క్రితం భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు శేర్పల్లి(బి) జాతీయ రహదారి-44 పక్కన నీటితొట్లను ఏర్పాటు చేశారు. అయితే రోడ్ల విస్తరణలో భాగంగా రెండు నెలల క్రితం హైవే అథారిటీ వారు హైవే కిరువైపుల ఉన్న బస్టాపులతో పాటు నీటి తొట్లను తొలగించడంతో పశువులతో పాటు బాటసారులు, ప్రయాణీకుల అవసరమైన నీటి సదుపాయం లేకుండా పోయింది. హైవే పక్కన నీటి అవసరం ఎంతైనాఉంటుంది కాబట్టి సంబంధిత హైవే అథారిటీ అధికారులు నీటి సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలని స్థానికులతో పాటు ప్రయాణీకులు, హైవేపై సుధీర్ఘ ప్రయాణాలు కొనసాగించే వాహనదారులు కోరుతున్నారు.

## చిన్నారి తేజస్విని ఆరోగ్యం మెరుగవ్వాలి

వైద్య ఖర్చుల కోసం రూ.2.50 లక్షల సాయం చేసిన పాలమూరురెడ్డి సేవా సమితి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు24 ప్రభాతవార్త:** చిన్నారి తేజస్విని ఆరోగ్యం మెరుగు అవ్వాలనిరెడ్డి సేవా సమితి సభ్యులు ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం దాసర్పల్లి గ్రామ వాసి శ్రీకాంత్ రెడ్డి అశ్విని దంపతుల కూతురు బేబీ తేజస్విని రెడ్డి (9 నెలల) పాప ఆడుకుంటూ వెళ్లి టర్పెంటైన్ ఆయిల్ తాగడం జరిగింది. ఈ పాపకు ప్రాణాపాయ స్థితిలో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఊపిరితిత్తులకు ఎక్మో చికిత్సకోసం దాదాపు రూ. 20 లక్షలు ఖర్చవుతోంది. వీరికి పాలమూరురెడ్డి సేవా సమితి దాతల ద్వారా సేకరించిన డబ్బులు, స్వంత నిధుల నుండి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ. 2,50,000/ చెక్కును పాప తండ్రి రాంపురం శ్రీకాంత్‌రెడ్డికి అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, కోశాధికారి మల్లు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రామరెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, దాసరపల్లి వాస్తవ్యులు శ్రీరామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విరాళాలు అందించిన దాతలందరికీ శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఏపీజీవీబి బ్యాంక్ టిజిబిగా రూపాంతరం

- ఈనెల 28 తేదీ నుంచి 31వ తేదీ వరకు బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చు : ఆవంచ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్



మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ సునీల్ కుమార్

**జడ్చర్ల, డిసెంబరు 24 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ రెండు రాష్ట్రాల విభజన తర్వాత తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్‌గా రూపాంతరం చెందినదని ఆవంచ బ్రాంచ్ మేనేజర్ సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం రోజు ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా పిలువబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కార్యకలాపాలను తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మార్పు చేసిన సందర్భంగా ఈనెల 28 తేదీ నుంచి 31వ తేదీ వరకు ఏ విధమైన బ్యాంక్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చునని ఆయన తెలిపారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తమ ఖాతాదారులందరూ ముందుగానే తమ ఆర్థిక పరమైన లావాదేవీలను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

## లక్షలు పెట్టి పెంచిన పార్కును కాపాడండి



ఎంపీడీఓకు వినతి పత్రం అందజేస్తున్న మలికిమియాన్‌పల్లి గ్రామస్తులు

**ఖిల్లాఘణపురం డిసెంబరు24 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మలికిమియాన్ పల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా నాలుగు సంవత్సరాల క్రితం సర్వే నంబర్ నాలుగులో 8 గంటల స్థలంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనం పార్కును కాపాడాలని పలువురు గ్రామస్తులు మంగళవారం ఎంపీడీఓ వెంకటాచారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలంలో పార్కును ఏర్పాటు చేస్తే వారికి వచ్చిన నష్టమేందని పార్కులు తొలగించకుండా కాపాడాలని గ్రామస్తులు ఎంపీడీఓను కోరారు. సర్వే నంబర్ నాలుగులో ఇంకా దాదాపు ఎనిమిది గంటల స్థలం ఖాళీగా ఉందని, అదేవిధంగా గ్రామకంఠంలో వాటర్ ట్యాంక్ సమీపంలో 600 గజాలకు పైగా స్థలం ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నదని ఈ స్థలాలను సర్వే చేసి ప్రభుత్వ భవనాలు నిర్మిస్తే అందరికీ అనుకూలంగా ఉంటుందని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన గుంటి రాములు, సత్తిరెడ్డి, శ్రీనివాసులు, శ్రీను, పలువురు గ్రామస్తులు ఉన్నారు

## బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు సంఘీభావం తెలిపిన గద్వాల ఎమ్మెల్యే



బీచుపల్లి గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గద్వాల డిసెంబరు24 ప్రభాతవార్త:** విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపల్ తీరుకు నిరసనగా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల నుండి దాదాపు 20 కిలోమీటర్ల మేర గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకుంటున్న విషయం తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వ్యక్తిగత పనుల మీద పెబ్బేరు కు వెళుతున్న సందర్భంలో వీరాపురం గ్రామం దగ్గర విద్యార్థుల పాదయాత్ర దగ్గరకు చేరుకొని విద్యార్థుల సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్‌కుమార్‌కు ఫోన్‌లో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, విద్యార్థులను ఇబ్బంది పెడుతు న్న పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్య తీసుకోవాలన్నారు. బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**వెల్దండ, డిసెంబరు 24 ప్రభాతవార్త:** వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల రాచూర్ తండాకు చెందిన మూడవత్ రవి నాయక్ (45) మంగళవారం ఉదయం తన వ్యవసాయ పొలానికి వెళ్లి రేకుల షెడ్డులో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# జాతిపిత.. అందరివాడు

- మంచి సమాజ స్థాపనకు నడుం బిగించాలి
- గాంధీ పార్క్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా
- ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు24 ప్రభాతవార్త:** శాంతి యుత మార్గంలో దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన జాతిపిత మహాత్మాగాంధీ ఏ ఒక్కరి వారు కాదని ఆయన అందరివారని ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ విద్యాశాఖ అధికారి డాక్టర్ శివార్చక విజయకుమార్ చేపట్టిన బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ చౌరస్తాలో పలు వాసవి సంఘాలు, విశ్రాంత ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర బాబు జగ్జీవన్ రావు భవనానికి చేరుకుంది. అక్కడ వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి రోజున అలంపూర్‌లో పాదయాత్రను ప్రారంభించామని, మహాత్మాగాంధీ ఆశయాలను సిద్ధాంతాలను వివరిస్తూ 84రోజులుగా పాదయాత్ర చేపట్టామని, వంద రోజులలో 1000 కిలోమీటర్లు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. చేనేత వస్త్రాలను ప్రోత్సహించడం మద్యం మత్తుమందు వాడకాలను వ్యతిరేకించు యువత సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహాత్మా గాంధీ జీవితాన్ని అధ్యయనం చేయాలని శాంతియుత పోరాటాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఆయన వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం మహాత్మాగాంధీ తీసుకురాకపోతే నేడు మనకు హక్కులు బాధ్యతలు ఉండేవి కావని ఆయన జీవితాన్ని త్యాగం చేసి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని తెలిపారు. యువత మత్తుకు బానిస కాకుండా సమాజాన్ని మార్చేందుకు మార్పు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని భవిష్యత్తులో చిన్నారులను కాపాడుకునేందుకు తల్లిదండ్రులుగా బాధ్యతలు తీసుకోవాలన్నారు. గాంధీ పార్క్ అభివృద్ధికిఅన్ని విధాల కృషి చేస్తానని అనేక సేవ కార్యక్రమాలలో భాగస్వాములు అవుతున్న వాసవి సంఘాలు ఒక కార్యాచరణను రూపొందించి సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో ఏ విధంగా గాంధీ పార్క్‌ను అభివృద్ధి చేయాలో తన ముందుకు వస్తే వాటిని పరిష్కరించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాంధీయవాది విశ్రాంత ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగసూరి వేణుగోపాల్, సర్వోదయ జాతీయనాయకులు సర్వోదయ ప్రసాద్, తెలంగాణ గాంధీ స్మారకనిధి రాష్ట్ర ప్రధానకార్యదర్శి రంగారావు స్వామినాథన్, తెలంగాణగాంధీ మారక నిధి రాష్ట్రఅధ్యక్షులు భూదానం సుబ్బారావు, మార్కెట్ కమిటీచైర్మన్ రమణారావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి సోమిశెట్టి శ్రీధర్, నాయకులు వార్డెన్ చెన్నయ్య, వాసవిక్లబ్ అంతర్జాతీయ నాయకులు హకీం రాజేష్, అసోసియేషన్ అధ్యక్షులు కొండూరు కిరణ్, జ్ఞాన వికాస భారతి, మరియు క్లాస్మేట్ క్లబ్ తో పాటు పలువురు ఆర్యవైశ్యప్రముఖులు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు గాంధీయ వాదులు పాల్గొన్నారు.

# ప్రజలు చైతన్యవంతం కావాలి

**వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి : అదనపు కలెక్టర్ మోహన్ రావు**



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్ రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు24 ప్రభాతవార్త:** వినియోగదారుల హక్కులు, వినియోగదారుల హక్కుల పై ప్రజలు చైతన్య వంతం కావాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక అంశంతో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు, ఈ సంవత్సరం "డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోదారుల న్యాయం"అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిజిటల్ యుగంలో ఏ విషయమైనా తొందరగా వ్యాపిస్తుందని అన్నారు. ప్రస్తుతం వ్యాపారంలో నిజాయితీ కరువై, నాణ్యత లేని నకిలీ వస్తువులు అమ్మకం, సేవ లోపం వంటి సమస్యలు వినియోగదారులు ఎదుర్కోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూవినియోగదారుడిగా నాణ్యమైన వస్తువులు ,సేవలు పొందే హక్కు కలిగి ఉన్నారని అన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వీనర్ బాల లింగయ్య హక్కులతో పాటు బాధ్యతలు గుర్తించాలని అన్నారు. నాణ్యమైన వస్తువు కొనాలి, నష్టపోతే నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుందని అన్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేయాలన్నా కనీసం రూ.100లు వస్తువు కొని రసీదు కలిగి ఉండాలని అన్నా రు. ఎక్కువ సంఖ్యలో ఫైళ్లు పేరుకు పోవడంతో ఆన్ లైన్ ,వర్చువల్ విధానం ద్వారా విచారణ చేసి కమిషన్ న్యాయం చేస్తోందని అన్నారు వర్చువల్ విధానంలో సాక్షులు విచారణ చేస్తారని, ఈ విధానంతో సమయం, ఖర్చులు, కోర్టు నిర్వహణ ఖర్చులు ఆదా అవుతాయని అన్నారు. పత్తి రైతులు నకిలీ విత్తనాలుకొని మోసపోవడం సంఘటనలు జరుగుతున్నాయని, నాణ్యమైన విత్తనాలు కొనాలని, కొన్న వస్తువుల బిల్లు తీసుకో వాలని అన్నారు. ప్రతిదీ కల్తీజరుగుతున్నదని, చాయ్‌పత్తి, పాలు కల్తీ జరుగుతున్నట్లు శాస్త్రీయంగా ఆలోచించాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ మాజీ సభ్యులు ఆడమ్స్ మాట్లాడుతూవినియోగదారుల పరిరక్షణ చట్టం వినియోగదారుల పక్షపాతి అని అన్నారు. ఈ సమావేశం లో జడ్.పి.సి. ఈ. ఓ వెంకటరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, జిల్లా తూనికలు, కొలతల అధికారి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- వ్యాపారంతో పాటు క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం
- సీఎం క్యాంప్ కప్ క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** యువత క్రీడల్లో రాణించాలని నాగర్కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్స్‌లో మంగళవారం 3రోజుల పాటు నిర్వహించే క్యాంప్ కప్ క్రికెట్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల మానసిక మరియు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. క్యాంప్ కప్ పేరుతో ఈ పోటీలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. వ్యాపారంతో పాటు క్రీడలను ప్రోత్సహించడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఇలాంటి క్రీడలు చాలా అవసరమని, ఈ క్రీడలు నిర్వహించిన రిలయన్స్‌క్యాంప్ ప్రతినిధులను ఆయన అభినందించారు. రేపటి మ్యాచ్ లో పోలీస్ టీమ్ కూడా ఆడుతుందన్నారు. యువత చెడు వ్యసనాలతో పాటు డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.కె.డి ఏజెన్సీ అధినేత నవీన్ హౌదేకర్, రిలయన్స్ క్యాంపా ప్రతినిధులు జేడి నరేష్, ప్రియదర్శిని, పట్టణ సీఐ కనకయ్య, మరియు ఎస్ఐ గోవర్ధన్ పాల్గొన్నారు. క్రికెట్ మ్యాచ్ నిర్వాహకులు ఎండి ఖాజా, పెద్ది సతీష్, సురేష్, హౌదేకర్ రాఘవ, భవాని ప్రసాద్, కామెంటేటర్ సచిన్ మరియు పెద్దయెత్తున క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## జ్యుడీషియల్ ఈ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా న్యాయమూర్తి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** హైకోర్టు ఆదేశానుసారం మంగళవారం కల్వకుర్తి కోర్టు ప్రాంగణంలో జ్యుడీషియల్ ఈ సేవ కేంద్రాన్ని జిల్లా న్యాయమూర్తి డి రాజేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఈరోజు జ్యుడిషియల్ ఈ కేంద్రాన్ని ప్రారంబి. స్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సందర్భంగా నేడు కల్వకుర్తిలో ప్రారంభించారు. అన్ని రంగాలలో ఏఐ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న భాగంగా న్యాయ విభాగంలో కూడా పేపర్ లెస్ కోర్టు నిర్వహణలో భాగంగా ఈ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు. క్రిమినల్ సివిల్ కేసులలో ఏ ఫైలింగ్ అయినా వర్చువల్‌గా ఈ సేవ కేంద్రంలో నమోదు చేయవచ్చునని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నేడు 29 కేంద్రాలను ఈసేవ కేంద్రాలను హైకోర్టు వారు వర్చువల్‌గా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పిపి భవనం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, డిఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ నాగార్జున, ఎస్సై లు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

**కల్వకుర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని (కస్తూర్బా) పాఠశాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ పరిశీలించారు. ఇట్టి విద్యాలయం నందు విద్యార్థులకు వసతులపై, ఆహారం వస్తువుల నిలువ చేస్తున్న విషయాలు తెలుసుకోవడం మరియు విద్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య నిర్వహణ ఏవిధంగా ఉంది అని విద్యార్థులకు ప్రతిరోజు పెడుతున్న భోజనం ఏ విధంగా ఉందని పరిశీలించారు. ప్రతి రోజూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపల్‌కు సూచనలు అందించారు. మరియు విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ తదితరులు పాల్గొన్నారు.



తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్

## మేఘన్న అభయహస్తం

**బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం**



**పెబ్బేరు డిసెంబరు 24 ప్రభాతవార్త:** పెబ్బేర్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఎండి నిరంజన్ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లక్ష్మణ్ నాయుడు, వేణుగోపాల్ కి తెలియజేశారు. వారు వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా మేఘన అభయహస్తంద్వారా బాధితుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లక్ష్మణ్‌నాయుడు, వేణుగోపాల్, బాబు, శంకర్‌గౌడ్, యాదస్వామి, ఉప్పరి శ్రీను, మాజీ సర్పంచ్ ప్రభాకర్‌గౌడ్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హారతులు పట్టి.. గుమ్మడికాయలు కొటి

కేటీఆర్, హరీష్‌రావుకు దిష్టి తీసి ప్రేమను చాటుకున్న నసరుల్లబాద్ మహిళలు



గుమ్మడికాయతో దిష్టి తీస్తున్న మహిళలు

**జడ్చర్ల, డిసెంబరు24 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని పరామర్శించడానికి నేరెళ్లపల్లి వెళ్తున్న కేటీఆర్, హరీష్‌రావు, మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ చైర్మన్లు, రాష్ట్ర నాయకులను నసుర్లాబాద్ గ్రామంలో మహిళలు స్వాగతం పలికారు. సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది మహిళలు గుమ్మడికాయలతో వారికి దిష్టితీసి, హారతులు పట్టి ప్రేమను చాటుకున్నారు. మళ్ళీ మీరే రావాలి ఆ దేవుడి ఆశీర్వాదం మీపైన ఉంటుందని మహిళలు అంతా ముక్త కంఠంతో ఆశీర్వదించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## కేంద్ర మంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కొంగరకలాన్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహచర శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, డివిజన్ పార్టీఅధ్యక్షులు, ఎన్ఎస్‌యుఐ విభాగం నాయకులు, యువజన కాంగ్రెస్ విభాగం నాయకులు, మహిళ విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీ సెల్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్పీ డ్రైవర్ మృతి




సంఘటనలో మృతి చెందిన రామస్వామి



రామస్వామి( ఫైల్)

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు24 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఎస్పీ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ రామస్వామి (44) మృతి చెందారు. వివరాల్లోకి వెళితే నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపురం గ్రామానికి చెందిన రామస్వామి గత కొన్ని నెలలుగా జిల్లా ఎస్పీ దగ్గర కార్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం హీరో హోండా గ్లామర్ బైక్ టీఎస్ 09 సి 3176 నెంబర్ గల బైక్ పై వెళ్తుండగా హిమాలయ రెస్టారెంట్ సమీపంలో బైకు వెనకాలి టయర్ బ్లాస్ట్ కావడంతో ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభానికి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు అనంతరం కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపడతామని ఎస్సై గోవర్ధన్ తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**పెబ్బేరు డిసెంబరు 24 ప్రభాతవార్త:** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనకి చేశారు, అలాగే ఫార్మసీ రూమ్ లో ఉన్న మెడిసిన్, వ్యాక్సిన్ రూము కూడా తానికి చేసినారు, ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు, అలాగే ఆసుపత్రిలో స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్లు తక్కువగా ఉన్నారని తొందరలో నియమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాకేశ్‌రెడ్డి ,శ్రీహరీనాథ్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజరు పార్వతి, ఫార్మా సిస్ట్ కుమారి, రాజేష్ గౌడ్ ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల నిరసన ర్యాలీ



**నారాయణపేట టౌన్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా డా.బి.ఆర్ అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్య లను ఖండిస్తూ మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు కె. ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయాన్ని చేరుకొని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అంతకుముందు పలువురుమాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అంబే ద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా మాట్లాడితే ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అమిత్ షా కేంద్ర మంత్రి పదవిఅంబేద్కర్ పెట్టిన బిక్షయనిఈ విషయం మరచిపోరా దన్నారు. మోడీకి అంబేద్కర్ పట్ల రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా అమిత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి తీసిప్రజలకు క్షమాపణ చెప్పాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్మన్‌గందెఅనసూయ, జిల్లాకాంగ్రెస్ మహిళ అధ్యక్షు రాలు లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ హరి నారాయణ బట్టర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.